

భవిష్యత్ తరాల కోసం మళ్లీ జగనే రావాలి

– డిప్యూటీ సీఎం నారాయణస్వామి



గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

పాలసముద్రం : భవిష్యత్ తరాలకు మరింత మంచి జరగాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి తెలిపారు. గురువారం ఆముదాలలో సర్పంచ్ అనురేఖ, ఎంపీటీసీ లిఖిత ఆధ్వర్యంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఆయన సచివాలయాన్ని ప్రారంభించి, అక్కడే ప్రభుత్వ సంక్షేమ బోర్డును ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆముదాల గ్రామ సచివాలయ పరిధిలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.25 కోట్లు కేటాయించామన్నారు. సీఎం జగనన్న నిరుపేదలకు అన్నివిధాలా సంక్షేమం అందించి వారి జీవితాల్లో వెలుగు నింపారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన రాష్ట్రానికి ఎంతో అవసరమని అన్నారు. 2024లో ఎన్నికల్లో జగనన్నకు పట్టం కట్టాలని ప్రజలను కోరారు. అలాగే ఆయన పలువురు రైతులకు పట్టాలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ శివప్రకాష్ రాజు, జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్, ఆర్బీకే చైర్మన్ పోలయ్య, ఎంపీటీసీ గోవిందరాజ్, జేసీఎస్ మండల కన్వీనర్ వేణు, ఎంపీడీఓ విద్యావతి, తహసీల్దార్ బాబు, పుత్తూరు కేశవరెడ్డి, సర్పంచులు భాస్కర్‌రెడ్డి, గాలి మహేష్ బాబు, అయ్యప్ప, ఇతర నాయకులు పాల్గొన్నారు.



జగనన్నను ఆశీర్వదించండి



కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న కృపాలక్ష్మి

కార్వేటినగరం: ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలోని అన్నూరు సచివాలయంలో సర్పంచ్ సుందర్‌రాజ్ ఆధ్వర్యంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఆమె పార్టీ పతాకం, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కొందరు టీడీపీ నాయకులు దళితవాడల్లో పలువురికి డబ్బులు ఎరగా వేసి ఆ పార్టీలో చేరినట్లు గాలివార్తలు రాయించుకుంటూ శునకానందం పొందుతున్నారని ఆమె ఆరోపించారు. మూడు రోజుల క్రితం మిట్టదళితవాడలో 30 కుటుంబాలు టీడీపీలో చేరినట్లు ఎల్లో పత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తవం అన్నారు. అనంతరం ఆమె పలువురికి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, నాయకులు ధనుంజయవర్మ, జేసీఎస్ కన్వీనర్ పురంధర్, సింగిల్‌విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, పాల్గొన్నారు.









రాష్ట్రమంత్రివర్యులు శ్రీమతి ఆర్.కె.రోజాసెల్వమణి గారికి జన్మదిన శుభాకాంక్షలు





ప్రజలకు మంచి జరగాలంటే జగనన్న రావాలి



పాదిరేడులో సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరు: రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సోదరుడు, వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం వడమాలపేట మండలం పాదిరేడు గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పాదిరేడు సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధి వివరాలతో ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ఆయన ప్రారంభించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రజలంతా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. అనంతరం పాదిరేడు గ్రామంలో పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముందంజలో సహకార సంఘాలు



సహకార వారోత్సవాలను నిర్వహిస్తున్న బ్యాంకు కమిటీ, సిబ్బంది

నగరి : స్థానిక సహకార సంఘ శాఖ బ్యాంకు కార్యాలయంలో ముందడుగులో పయనిస్తోందని పీఏసీఎస్ అధ్యక్షుడు ఎ.తిరుమలరెడ్డి అన్నారు. గురువారం 70వ సహకార వారోత్సవాన్ని పురస్కరించుకుని కార్యాలయ ఆవరణలో సహకార జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలు ముందంజలో ఉన్నాయన్నారు. ఇంకా డిజిటలైజేషన్ కోసం సాంకేతిక అనువర్తీకరణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచాలన్నారు. డిజిటలైజేషన్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.2516 కోట్లు కేటాయించి చిన్న, మధ్యతరహా రైతులకు లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ ప్రక్రియను నిర్వహించడానికి సాంకేతికతను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీఈఓ తులసిపిళ్లై, నగరి బ్రాంచ్ మేనేజర్ సందీప్ సహకార సంఘాల ఆవిర్భావం, అభివృద్ధి గురించి తెలియజేశారు. సంఘ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

డా.ప్రవీణ్ బాధ్యతల స్వీకరణ

గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్–2 డాక్టర్‌గా ఎస్.ప్రవీణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆయనకు పీహెచ్‌సీ సిబ్బంది స్వాగతం పలికారు.















సీఎం జగన్‌తోనే సుభిక్షం



కార్వేటినగరం: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్వేటినగరం/గంగాధర నెల్లూరు:/వెదురుకుప్పం/శ్రీరంగరాజపురం/: గంగాధరనెల్లూరు నియోజకవర్గవ్యాప్తంగా ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం కార్వేటినగరం మండలంలోని గుంటిపల్లి గ్రామంలో పార్టీ కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో, అలాగే జీడీనెల్లూరులో మండలంలోని నెల్లేపల్లి గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ గంగయ్య యాదవ్, పార్టీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో, వెదురుకుప్పం మండలంలోని ఆళ్లమడుగు గ్రామ సచివాలయ పరిధిలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కే.పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో, శ్రీరంగరాజపురం మండల కేంద్రంలోని సచివాలయంలో మండల కన్వీనర్ మణి ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో సంక్షేమ పథకాల బోర్డులను వారు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి, అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.







జనవాక్కు

అభాగ్యులకు సురక్ష



వన్‌బీ.. అడంగల్.. పట్టాదారు పాసు పుస్తకం.. ఆదాయ, కుల ధ్రువీకరణ.. ఇలా ఏ రెవెన్యూ సేవ కావాలన్నా నెలల తరబడి మండల కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షణలు.. వ్యయ ప్రయాసలు.. కాలయాపన.. సొంత పనులకు ఆటంకం కలిగేది.. జగనన్న సురక్ష కార్యక్రమంతో పేదలకు ఇంటి ముంగిటకే 11 రకాల ధ్రువపత్రాలు వచ్చి చేరాయి. ఫలితంగా తిప్పలు తప్పాయి. దీనిపై పేదల జనవాక్కు.. వారి మాటల్లోనే..

– చిత్తూరు కలెక్టరేట్

చదువులేని కారణంగా ఇబ్బందిగా ఉండేది



చదువుకోలేకపోవడంతో ఆఫీసులకు వెళ్లి ధ్రువపత్రాలు పొందాలంటే ఇబ్బందిగా ఉండేది. కార్యాలయాల్లో అవసరమైన పనులు చేయించుకోవాలంటే ఏమీ తెలియని పరిస్థితి. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియక ఇబ్బంది ఎదుర్కొనేదాన్ని. ప్రభుత్వం జగనన్న సురక్ష పథకంలో శిబిరాలు ఏర్పాటు చేశారు. మా గ్రామంలో శిబిరం ఏర్పాటు చేయడంతో నాకు అవసరమైన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను అధికారులు మా ఇంటి వద్దకే తెచ్చిచారు. ఇలాంటి కార్యక్రమం గతంలో ఎప్పుడూ చూడనేలేదు. – మునెమ్మ, లబ్ధిదారు, శ్రీకావేరిరాజుపురం

ఇంటి వద్దకే వచ్చి సర్టిఫికెట్లు ఇచ్చారు



గతంలో ఎన్నడూ ఇలాంటి పథకం చూడలేదు. ఇన్‌కం, 1 బీ, అడంగల్ సర్టిఫికెట్ కావాలని గతంలో చాలా సార్లు తహసీల్దార్ ఆఫీసు చుట్టూ తిరిగాను. దరఖాస్తు చేసుకున్నాక చాలా రోజులకు ఇచ్చేవారు. కాళ్లరిగేలా తిరిగి ఇబ్బంది పడేవాళ్లం. జగనన్న సురక్ష పథకం అమలు చేయడంతో అధికారులే మా ఇంటి దగ్గరకు వచ్చారు. మాకు ముఖ్యమైన కుల, ఆదాయ, 1 బీ, అడంగల్ సర్టిఫికెట్లు ఉచితంగా తెచ్చిచారు. ఈ పథకం ఎంతో మేలు చేకూర్చింది.

– మల్లీశ్వరి, లబ్ధిదారు, 35 యర్లంపల్లి ఎస్టీ కాలనీ, విజయపురం మండలం.

11 రకాల సర్టిఫికెట్‌లు ఒకే సారి మంజూరు చేశారు



గతంలో కుల, ఆదాయ ధ్రువపత్రాల కోసం కార్యాలయం చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా ఏదో ఒక సాకు చెప్పి తిరిగి పంపించేసేవారు. ధ్రువపత్రాలు ముఖ్యమయ్యా అని అడుక్కున్నప్పటికీ కనికరం చూపించేవారు కాదు. ప్రభుత్వం అమలు చేసిన జగనన్న సురక్ష పథకంలో మా ఇంటికి సమీపంలోనే అధికారులు శిబిరం ఏర్పాటు చేశారు. అందరిని పిలిపించి ఏఏ సర్టిఫికెట్‌లు అవసరమో అడిగి మరీ తెలుసుకుని సర్టిఫికెట్లను ఇంటికే తెచ్చిచారు. ఈ పథకంతో మా కుటుంబానికి అవసరమైన 11 రకాల ధ్రువపత్రాలు ఉచితంగా అందాయి. – జాఫుర్లాఖాన్, లబ్ధిదారుడు, రామచంద్రరోడ్డు, కుప్పం మున్సిపాలిటీ

ఎవరి సాయం లేకుండానే..



గతంలో ధ్రువపత్రాలు పొందాలంటే ఎవరో ఒకరి సహాయం చేయాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఎవరి సహాయం లేకుండానే అధికారులు ఇంటివద్దకే వచ్చి ధ్రువపత్రాలు ఇచ్చారు. ఇటీవల నా తండ్రి మరణించారు. మా ఇంటికి సంబంధించిన మున్సిపల్ పన్నులు తండ్రి పేరుపైనే ఉన్నాయి. నా పేరు పైకి మార్చుకోవాల్సి వచ్చింది. ఇందుకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అవసరం అయ్యింది. ఆ ధ్రువపత్రం, మరణ ధ్రువీకరణపత్రం ఇస్తేనే ఇంటిపన్నుల వివరాలు మారుస్తామని అధికారులు చెప్పారు. ఆ సమయంలో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించడంతో నాకు అవసరమైన సర్టిఫికెట్లు మా ఇంటి వద్దకే వచ్చి ఇచ్చారు. – నరేంద్ర, లబ్ధిదారుడు, నగరి

అసైన్డ్ భూమిలో రియల్ వ్యాపారం

- కుప్పంలో జనసేన నాయకుడి నిర్వాకం
- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



జనసేన నాయకుడు విక్రయిస్తున్న ప్రభుత్వ భూమి

తిరుపతి: గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమికి తన భార్య పేరిట పట్టా పొందిన జనసేన పార్టీ నాయకుడు ఆ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి దిగాడు. కుప్పం నియోజకవర్గంలోని గుడుపల్లి మండలం గుండ్లసాగరం వద్ద జరిగిన ఈ వ్యవహారంపై గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. గుండ్లసాగరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ గుడుపల్లి మండల అధ్యక్షుడు పి.అమీర్ గ్రామానికి సమీపంలోని సర్వే నంబర్ 131/2ఎ, 131/2బి లోని 1.87 ఎకరాల గుట్ట పోరంబోకు భూమిని తనతోపాటు, తన భార్య పేరిట గతంలో డీకేటీ పట్టాలు పొందాడు. అక్కడ ఉన్న గుట్టను అక్రమ మైనింగ్ చేస్తూ కరిగించి కాసులు చేసుకున్నాడు. ఈ భూమి ద్రవిడ యూనివర్సిటీకి వెళ్లే రోడ్డు పక్కనే ఉండడంతో రాతి గుట్టలేని చదునైన ప్రాంతాన్ని చదరపు అడుగుల కింద విక్రయించాడు. ఒక్కో చదరపు అడుగును రూ.500కు పైగా విక్రయించాడు. ఇలా ముగ్గురికి స్థలాలు అమ్మిన అగ్రిమెంట్ల కాపీలతో సహా జిల్లా కలెక్టర్‌కు, కుప్పం ఆర్డీఓలకు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు పంపినట్లు గ్రామస్తులు తెలిపారు. గుట్ట పోరంబోకులో వ్యవసాయం కోసం డీకేటీ పట్టా ఇవ్వడం, దానిని అడ్డు పెట్టుకుని అక్రమంగా విక్రయించడంపై విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని గుండ్లసాగరం వాసులు కోరారు. దీనిపై గుడుపల్లి తహసీల్దార్ గుర్రప్పను వివరణ కోరగా అసైన్డ్ భూమిలో ప్లాట్లు వేసి విక్రయించిన వ్యవహారంపై తమకు ఫిర్యాదు అందిందన్నారు. విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని చెప్పారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED
Ashok Leyland జనరేటర్ కంపెనీ నందు Marketing చేయుటకు డిగ్రీ చదివి అనుభవం కలిగిన వారు వెంటనే కావలెను
9347107395

WANTED
GYM TRAINER
(Part Time & Full time)
జిమ్ ట్రైనర్స్ వెంటనే కావలెను
Cont: Tirupati
79893 36630
83338 51296

WANTED
ప్రకృతి ఇన్‌ఫ్రాలో తిరుపతిలో పనిచేయుటకు
సీనియర్ ఇంజనీర్స్, జూనియర్ ఇంజనీర్స్, మార్కెటింగ్ మేనేజర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్ కావలెను.
రామానుజ సర్కిల్, SBI Upstairs, 2nd Floor, తిరుపతి
9741163131
9676329827

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

కార్వేటినగరం: ఉపాధ్యాయులు సమయపాలన విధిగా పాటించాలని ఎంఈఓ–2 మనోజ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని రాజులకండ్రిగ,టీకేఎం పేట, టీకేఎం పేహెచ్‌డబ్ల్యూ, ఉర్దూ, జెడ్పీహెచ్‌ఎస్ టీకే ఎం పేటం, సీడీ కండ్రిగ సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించి రికార్డులు, మౌలిక వసతులను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న జగనన్న గోరుముద్దను మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.

గ్రంథాలయ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం



పుత్తూరు: నేటి యువత గ్రంథాలయ ఉద్యమ స్ఫూర్తిని పొందాలని వడమాలపేట బాలికల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు కె.నరేష్‌బాబు కోరారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం వడమాలపేట లైబ్రరీలో గ్రంథాలయ ఉద్యమకారులైన డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్, పాత్తూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పుత్తూరు గ్రంథాలయంలో జరిగిన వారోత్సవాల్లో లైబ్రేరియన్ మీనాకుమారి ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ పి.ద్రాక్షాయణి, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పలమనేరు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా చాముండేశ్వరి



మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లను అభినందిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ, జెడ్పీ చైర్మన్

పలమనేరు: మున్సిపల్ చైర్‌పర్సన్‌గా చాముండేశ్వరి నియమితులయ్యారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రిటర్నింగ్ అధికారిగా డీఆర్వో రాజశేఖర్ వ్యవహరించగా పలమనేరు ఆర్డీఓ మనోజ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో ఈ ఎంపిక జరిగింది. పలమనేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బీసీ మహిళకు రిజర్వు కావడంతో పూర్తిస్థాయిలో కోరం ఉండడంతో ఎన్నిక మొదలైంది. వైఎస్సార్‌సీపీ అధిష్టానం బి.ఫామ్ అందించిన మేరకు చాముండేశ్వరి పేరును అధికారులు ప్రకటించారు. ఇందుకు 9 వార్డు కౌన్సిలర్ కోదండరామయ్య ఆమె పేరును ప్రదిపాదించారు. దీనికి మూడో వార్డు కౌన్సిలర్ ఏకే కిరణ్‌కుమార్ బలపరిచారు. ఇతరులెవరూ పోటీలో లేకపోవడంతో ఆమెను మున్సిపల్ చైర్‌పర్సన్‌గా రిటర్నింగ్ అధికారి ఆమోదించారు. ఆమెతో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ప్రమాణాన్ని చేయించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ల ఎన్నిక జరిగింది. వైస్ చైర్మన్–1గా గుల్జార్ రహీంఖాన్ పేరును 17 వార్డు కౌన్సిలర్ హైదర్ ప్రదిపాదించగా 15 వార్డు కౌన్సిలర్ బీఆర్సీ కుమార్ ఆమోదిందారు. రెండో వైస్ చైర్మన్‌గా రాగిపాళెం రవిని 18 వార్డు కౌన్సిలర్ మండీ సుధ ప్రతిపాదించగా 9 వార్డు కౌన్సిలర్ కోదండరామయ్య ఆమోదించారు. ఈ రెండు పోస్టులకు పోటీ లేకపోవడంతో అధికారులు వీరిని వైస్ చైర్మన్లుగా ఆమోదించారు. కొత్తగా ఎంపికైన మున్సిపల్ చైర్‌పర్సన్, ఇరువురు వైస్ చైర్మన్లను రిటర్నింగ్ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు వారికి పుష్పగుచ్చాలు అందించి, శాలువలు కప్పి సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, రంగన్న, మురళీకృష్ణ, పార్టీ కన్వీనర్లు జాఫర్, బాలాజీనాయుడు, బాగారెడ్డి, కేశవులు, ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, నాయకులు చెంగారెడ్డి, వైస్ ఎంపీపీలు గజేంద్ర, మీసేవా బాబు, సర్పంచుల సంఘ అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.

పెనుమూరు వైస్ ఎంపీపీ–2గా జ్యోతి



వైస్ ఎంపీపీ–2గా ఎంపికైన జ్యోతికి బీఫాం అందిస్తున్న నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి

పెనుమూరు(కార్వేటినగరం): మండల వైస్ ఎంపీపీగా కలవకుంట ఎంపీటీసీ జ్యోతి ఏకగ్రీవంగా ఎంపికైనట్లు రిటర్నింగ్ అధికారి సుబ్రమణ్యం తెలిపారు. గురువారం పెనుమూరు మండలం వైస్ ఎంపీపీ–2 ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ గతంలో వైస్ ఎంపీపీ–2గా వ్యవహరించిన రామకృష్ణాపురం ఎంపీటీసీ దూది అరుణ అకాల మరణంతో ఎన్నిక నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం వైస్ ఎంపీపీ జ్యోతి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు.

సంక్షేమం కావాలంటే జగనన్న రావాలి

నింద్ర: ప్రజలకు మరింత మేలు జరగాలంటే ఏపీకి మరోమారు జగనన్నే సీఎం కావాలని ఎంపీపీ దీప అన్నారు. మండలంలోని అత్తూరు గ్రామంలో గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శించి, గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, ఎంపీడీఓ అరుణ, వైస్ ఎంపీపీ శుభ, మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, మండల కన్వీనర్ వేణురాజు, నాయకులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల మెరుగునకు కృషి



మాట్లాడుతున్న ఆడిట్ అధికారి సుజన

వెదురుకుప్పం: విద్యా ప్రమాణాల మెరుగునకు కృషి చేయాలని ఆడిట్ అధికారి సుజన అన్నారు. గురువారం మండలంలోని చవటగుంట డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాక్(ఎన్ఏఏసీ) నింబధనలకు అనుగుణంగా ఫైళ్లను ధ్రువీకరించారు. కళాశాల ప్రిన్సిపల్ అన్నపూర్ణ శారద ఆధ్వర్యంలో కళాశాలలో చేపట్టిన ఉత్తమ ఆచరణలను వెల్లడించారు. ఈ సందర్భంగా సుజన మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కళాశాలలో విద్యాబోధనను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలు, మౌలిక వసతు కల్పనకు సంబంధించి సూచనలు, సలహాలను ఐక్యూఏసీ బృందానికి అందించారు. కార్యక్రమంలో విద్యాశాఖ సలహాదారు హరిప్రసాద్ పాల్గొన్నారు.

వీరభద్ర అలంకరణలో స్కంధుడు



నగరి : పట్టణ పరిధిలోని కరకంతేశ్వర స్వామి ఆలయంలో స్కంధషష్టి ఉత్సవాల్లో భాగంగా గురువారం సుబ్రమణ్య స్వామికి వీరభద్ర అలంకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి పుష్పాలంకరణ ఆలయ ప్రదక్షిణ చేశారు. ఆలయ అర్చకులు దుర్గాప్రసాద్ సుబ్రమణ్య స్వామికి వీరభద్ర అలంకరణ చేపట్టి భక్తులను దర్శనానికి అనుమతించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఉభయదారులకు ఆలయ మర్యాదలు చేశారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

గంగాధర నెల్లూరు: మండలకేంద్రంలోని గ్రంథాలయంలో వారోత్సవాల సందర్భంగా గురువారం పాఠశాల, జూనియర్ కాలేజీ విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి ఎం.గజేంద్ర బాబు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, వక్తృత్వపు పోటీలు, డ్రాయింగ్, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

Hiring for Shovel Technologies, Tirupati
Required Skills
- Qualification - Graduates Only
- Freshers or experienced in Mortgage process (Title Search)
- Typing speed required (25 WPM and 95% accuracy)
- Excellent Communication Skills
- Should be flexible to work in Day and night shifts.
- Freshers Will be given Training.

Interested Candidates may Send Resumes to the Email ID hr@shoveltech.com

న్యాయమూర్తి, ఐజీతో ఎస్పీ భేటీ



వెంకటకృష్ణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జిల్లా ఎస్పీ



సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ అరవింద్ కుమార్‌కు..

కాణిపాకం(యాదమరి): సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, సీఆర్‌పీఎఫ్ ఐజీ వెంకటకృష్ణను చిత్తూరు జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి కాణిపాకంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం వారు స్వామివారి దర్శనార్థం విచ్చేసి, అనంతరం అతిథి గృహంలో ఉండగా ఎస్పీ ఇరువురిని వేర్వేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

Real Estate

FLATS FOR SALE
■ తిరుపతి లక్ష్మీపురం ఆకేపాటి బిల్డర్స్ వారి కొత్త అపార్ట్‌మెంట్ గరుడ టవర్స్ నందు 2BHK, 1149, 1223, 1240, 1256 ఈస్ట్ & వెస్ట్ ఫ్లాట్స్ అమ్మబడును. 9440504120, 9121969705.

HOUSE FOR SALE
■ తిరుపతి,చెర్లోపల్లి జంక్షన్ మెయిన్ రోడ్డుకు, కెనరా బ్యాంకు ఎదురుగా రెండవ ఇల్లు, West ఫేసింగ్ G+2 (కొత్తగా నిర్మించిన ఇల్లు అమ్మబడును) 9490714177, 8074151147

PLOT FOR SALE
■ తిరుపతి,అవిలాయగుంట గుడికి ఎదురుగా ఉన్న ఉత్తర ముఖం గల 120అం. స్థలం. 1 అం. రూ.42,000/–లకే అమ్మబడును. నో బ్రోకర్స్–డైరెక్ట్ ఓనర్స్. 93900 80854.
■ 5 లక్షలకే ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్లు నేషనల్ హైవేకి తిరుపతి IISER అనుకొని ఇంటికి నివాసయోగ్య మయిన అన్ని వసతులతో, డైరెక్ట్ ఓనర్ 9966262221, 7416211984

Wanted
■ ప్రముఖ Govt.(R) Co.కి మండలాల వారిగా పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. అ:10th–డిగ్రీ, జీ:22,000-30,000,ట్రైనింగ్ ఇవ్వబడును. 8008830057.
■ Veritas Sainik School, Tirupati Telecaller - Any Degree, Nurse - 24/7 (Residential) with B.Sc Nursing/GNM & Able to conversate in Telugu & Hindi Send your CVs to hrvsstpt@gmail.com Whatsapp +91 9281451379
■ తిరుపతిలోని ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం+ Incentives, కలవు. ✆ 9000337907.
■ Radha Krishna Street తిరుపతిలో పనిచేయుటకు అనుభవం గల లగేజి ఆటో డ్రైవర్లు కావలెను. సంప్రదించండి సెల్: 9848430736.
■ రేణిగుంటలో హాస్పిటల్ నందు పనిచేయుటకు ANM, GNM నర్సులు కావలెను. సంప్రదించండి సెల్: 87907 88849.
■ తిరుపతి–తిరుమల Gajulamandyam పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్ వైజర్స్ కావలెను.✆91005 18607, 90527 90021.
■ ప్రముఖ యూనివర్శిటీ తిరుపతి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (Male) కావలెను. Age : 25 to 35. Q: డిగ్రీ. జీతం + ఇన్సెంటివ్ కలదు. ✆ 94405 74142
■ హైదరాబాద్‌లో వృద్ధులను వారి ఇంట్లోనే ఉండి చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:15-25 వేలు, ఏజెంట్ కమీషన్3-5 వేలు, 25-50 వంలు. హేమ హోమ్ కేర్. 7330746999
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/– సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 8573833520, 9059633520.

■ Navayuga Group Invites you Are you looking for a good & worry-free business So contact us today for our Franchise Navayuga Fesh (Coming Soon) All Mandals and Area Wise in TIRUPATI District Only Required for Area Managers, Regional Managers and Zonal Managers age 20 to 60 age Contact No .95351 76878, 9966211558 More Details www.navayuga.org
■ తిరుపతిలో మా కార్యాలయం నందు పనిచేయుటకు ఆఫీసు సిబ్బంది కావలెను. (M/F) చదువు, వయస్సు పరిమితులు లేవు. సంప్ర: 9059 54 6609.
■ REQUIRED CIVIL CONTRACTORS IRP Infra Tech Pvt Ltd, a leading telecom infrastructure company, is looking for CIVIL CONTRACTORS to execute Civil Foundation works for Telecom Towers and Solar Structures in various parts of Andhra Pradesh. Interested contractors can apply by E-mail to: civilirp23@ gmail. com or contact us at: 79812 72969 91604 42234
■ హైదరాబాద్‌లోని ఆప్తా హోంకేర్‌లో వృద్ధులను చూసుకోవడానికి 21-45 వయసు గల M/F/ Caretakers కావలెను. 16-20 వేలు, భోజనం, వసతి, ఇన్సూరెన్స్ కలవు. 6300813664
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను ఫ్రీవసతి+భోజనం జీ: 18K. Ph: 9640468899/9640258899
■ తిరుపతి, రేణిగుంట, పద్మశ్రీ హాలం రోడ్ ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్, లేడీగార్డ్స్, SO, ASO బి బాడీ గార్డ్స్ కావలెను. Ex సర్వీస్‌మెన్స్‌కు ప్రాధాన్యత. మంచిజీతం. సంప్ర: 8985422255, 8985322255
■ సొంత గ్రామం మండలాల్లో స్పాట్ ఫ్లోస్ ఇంటర్‌నెట్ ద్వారా మంచి ఇన్‌కమ్ కంపెని డెవలప్‌మెంట్‌కి టీమ్ లీడర్ వర్క్‌కి కావలెను. సంప్ర:। 9441809925

■ మ్యాట్రిమోనీ ఆఫీస్‌లో Work చేయుటకు ఏదైన Jobలో 2 సం. అనుభవం గల లేడీ కస్టమర్ కేర్ ఆఫీసర్ కావలెను. Qul:డిగ్రీ+PG,Age: 25 to 35, జీ:17,000, Time:9.30 A.M to 6.30 P.M, Sunday Holiday, న్యూ బాలాజీ కాలనీ, తిరుపతి, ✆ 9502279862.
■ వర్క్ ఫ్రమ్ హోమ్ డిజిటల్ వర్క్ వయస్సు 18 to 55 మధ్య Qul : 10th/ ఇంటర్ / డిగ్రీ ఆపైన Part/Full అవకాశం. Salomi ✆ 88015 51596
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచీజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర: 9177736928
■ Wanted Faculty: Principal-1, Commerce-2, Computer Science-2, Computer Operator-1, Sanskrit-1 for Degree in Venkatagiri & Dakkili, Tirupati Dist. Contact: 9182452130.
■ నెల్లూరు,గూడూరు,నాయుడుపేట,తడలలోకొత్తగా వేయబోయే రియల్ ఎస్టేట్ వెంచర్‌లలో పని చేయుటకు(M/F) మార్కెటింగ్‌మేనేజర్స్, Asst.మేనేజర్స్ కావలెను.జీతం:50వేలు&10లక్షలవరకుఅదనంగా సంపాదించే అవకాశం. సంప్ర : 99687 81118.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/- అదనపు లైనుకు : రూ . 90/-
Contact 9705444178 9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే దేనిపైనా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


ఉచితంగా కంటి వైద్య పరీక్షలు



కంటి వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్యులు

నింద్ర: మండల కేంద్రమైన నింద్ర పీహెచ్‌సీలో గురువారం తిరుపతి అరవింద్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా కంటి చూపు సమస్యతో వచ్చిన వారికి ఉచితంగా పరీక్షలు చేశారు. మొత్తం 63 మందికి పరీక్షలు చేసి వారిలో 12 మందికి ఆపరేషన్‌కు గుర్తించారు. . కార్యక్రమంలో కంటి డాక్టర్ ప్రియాంక, ప్రభుత్వ వైద్యాధికారి సుమలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరి



అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ పద్మసునంద

కార్వేటినగరం: అంగన్‌వాడీ కార్యకర్తలకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని ఐసీడీఎస్ సీడీపీఓ పద్మసునంద అన్నారు. గురువారం ఐసీడీఎస్ కార్యాలయంలో శ్రీరంగరాజపురం, కార్వేటినగరం, వెదురుకుప్పం మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ, పోషణట్రాక్, అలాగే టీహెచ్‌ఆర్, ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్యామిని, భారతి, శకుంతల, ఇందిర, బీపీఏ పూర్ణచంద్ర, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీడీఓ శ్రీదేవికి ఈడీగా పదోన్నతి

గంగాధర నెల్లూరు: మండల ఎంపీడీఓ శ్రీదేవికి గురువారం వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించున్నట్లు ఎంపీపీ అనిత అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎంపీడీఓ శ్రీదేవి జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)గా పదోన్నతి పొందడం అభినందనీయమని ఎంపీపీ అనిత అన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగే వీడ్కోలు సమావేశంలో సిబ్బంది పాల్గొనాలని కోరారు.

పకడ్బందీగా కులగణన




సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో రాజశేఖర్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో కులగణన కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని డీఆర్వో రాజశేఖర్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని డీఆర్వో చాంబర్‌లో పలు శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. డీఆర్వో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణనతో సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేర్చవచ్చని తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు 1931లో కులగణన ను చేపట్టారన్నారు. ఆ నివేదికల ఆధారంగానే నేటికీ ప్రణాళికలు రూపొందుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కులగణన కార్యక్రమం చేపట్టేందుకు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. సచివాలయం యూనిట్‌గా తీసుకుని సచివాలయ సిబ్బంది, వలంటీర్ల సహకారంతో కుటుంబాల నుంచి వ్యక్తిగత సమాచారం, సామాజిక హోదాకు సంబంధించిన సమాచారం సేకరించాల్సి ఉందన్నారు. ఈ సమాచారాన్ని ప్రజలు స్వచ్ఛందంగా తెలియజేయాలని చెప్పారు. ప్రజల నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ప్రభుత్వ రక్షణ లో ఉంటుందన్నారు.

నేటి నుంచి మండల స్థాయి అధికారులకు శిక్షణ

కులగణన కార్యక్రమం అమలుపై ఈ నెల 17,18 తేదీల్లో మండల స్థాయి అధికారులకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇవ్వనున్నట్లు డీఆర్వో చెప్పారు. ఆ తర్వాత మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి ఈ నెల 24వ తేదీలోపు శిక్షణ ఇస్తారన్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి క్షేత్రస్థాయిలో సర్వే ప్రారంభమవుతుందన్నారు. ఈ శిక్షణకు నోడల్ అధికారిగా జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో రాజ్యలక్ష్మి, రబ్బానిబాషా, చిన్నారెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రూ.రెండొందలు తీసుకో.. ఫొటోకు ఫోజిచ్చుకో..



మాట్లాడుతున్న కుప్పయ్య

శ్రీరంగరాజపురం: 'రూ.రెండు వందలు తీసుకోండి.. ఫొటోకు ఫోజు ఇవ్వండి' అని గంగాధరనెల్లూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ థామస్ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. మండలంలోని వెంకటాపురం సచివాలయం పరిధిలో పాదలపల్లె దళితవాడలో మీ ఇంటికే మీ థామస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనం లేక వెలవెలబోయింది. ప్రతి ఇంటికీ వెళ్లి రూ.200 ఇచ్చి తన వెంటా నడిస్తే మీకు మరిన్ని డబ్బులు ఇస్తామని చెప్పారు. అయినా జనం రాకపోవడంతో గంగాధరనెల్లూరు మండలంలోని కొండేపల్లెలో తమ గ్రామానికి చెందిన బంధువు అంత్యక్రియలకు వెళుతున్న వారిని పిలిచి రూ.200 తీసుకోండి ఫొటోకు ఫోజు ఇవ్వండి అని చెప్పి వారికి పార్టీ కండువా వేసి పార్టీలో చేరినట్లు ప్రచారం చేసుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తమ గ్రామం ఎప్పటికీ వైఎస్సార్‌సీపీ కంచు కోట అని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్పయ్య మాట్లాడుతూ టీడీపీ అధినేతకు తాము ఏ మాత్రం తీసిపోమని అన్నట్లు థామస్ వ్యవహార్శైలి ఉందన్నారు. శ్రీరంగరాజపురం మండలం వైఎస్సార్ సీపీ పార్టీకి కంచుకోట అని అన్నారు. టీడీపీ ఎన్ని కుప్పి గంతులు వేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసం

సదుం: ఉద్యోగాల పేరుతో మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మారుతి తెలిపారు. ఆయన గురువారం విలేకరులకు ఈ వివరాలు వెల్లడించారు. సదుం మండలం కొత్తపల్లెకు చెందిన గురుమూర్తి అలియాస్ చిన్నా పలువురు ప్రముఖుల పేర్లు చెప్పి ప్రభుత్వ పాఠశాలల్లో యోగా టీచర్లుగా ఉద్యోగం ఇప్పిస్తానని పది మంది నుంచి రూ.15 లక్షలు వసూలు చేశాడు. అనంతరం వారిని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాడు. ఎన్ని రోజులైనా జీతం రాకపోవడంతో వారు అతన్ని నిలదీశారు. బూరగమందకు చెందిన బాధితుడు రెడ్డి ఈ విషయమై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

కర్ణాటక మద్యం సీజ్.. నిందితుడి అరెస్టు

చిత్తూరు అర్బన్: కర్ణాటక మద్యం కలిగి ఉన్న కె. సుందరేష్ అనే నిందితుడ్ని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) చిత్తూరు రూరల్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బంగారుపాళెం మండలం టేకుమంద గ్రామంలో తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో పంద్యాలమడుగు చెందిన సుందరేషన్ ఓ ద్విచక్రవాహనంలో సంచితో వెళుతుండగా ఆపి, తనిఖీ చేశారు. ఈ సంచిలో 130 కర్ణాటక మద్యం ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. వాహనం సీజ్ చేసి, నిందితుడ్ని అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించారు.

నేడు మంత్రి రోజా బర్త్ డే వేడుకలు



పుత్తూరు: రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన క్రీడా శాఖ మంత్రి ఆర్‌కే రోజా పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు గురువారం మంత్రి కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది. పుత్తూరు మండలం వేపగుంట సమీపంలోని జీవీఆర్ కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచే పుట్టిన రోజు వేడుకలు ప్రారంభమవుతాయి. ప్రముఖ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు, గాయకులతో గీతాలాపన ఉంటాయి. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ వేడుకలకు పలువురు మంత్రి అంబటి రాంబాబు వస్తున్నారు. నగరి నియోజకవర్గం నుంచే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మంత్రి రోజా అభిమానులు పాల్గొననున్నారు. అందరి సమక్షంలో మంత్రి రోజా కేట్ కట్ చేయనున్నారు. అనంతరం హాజరైన వారందరికి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు సంబంధించి నగరి, పుత్తూరు పట్టణాలల్లో మంత్రి రోజాకు శుభాకాంక్షలు తెలుపుతూ పెద్ద సంఖ్యలో అభిమానులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. దీంతో నగరి నియోజకవర్గం మొత్తం పండుగ వాతావరణం నెలకొంది.

సంక్షేమం కావాలంటే జగన్ రావాలి


మాట్లాడుతున్న మధుసూదన్ రెడ్డి

పుత్తూరు: సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ఏపీకి సీఎం జగనన్న మరోమారు ముఖ్యమంత్రి కావాలని నగరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన పరమేశ్వరమంగళం సచివాలయ పరిధిలో గత నాలుగున్నరేళ్లుగా చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష అని, అందుకు జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మునివేలు, మండల పార్టీ కన్వీనర్ గోవిందస్వామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌యాదవ్, గ్రామ సర్పంచ్ మల్లిక, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.













